

# 1. స్వాతంత్ర్య పతాక

**పాఠంలోకి ప్రవేశించేముందు:**

పతాకానికి పర్యాయ పదాలు


పతాకం
- ధ్వజము
- టెక్కెము
- బావుటా
- జండా

- జండా అనేది ఒక తెగ/జాతి/సమూహం/దేశం మొదలగు వాటికి సంకేతం. జండా సాధారణంగా ఒక వస్త్రపుముక్క. ఇది దీర్ఘచతురస్రాకారం లేదా త్రికోణాకారంగా ఉంటుంది. సంకేత ఉపకరణంగా లేదా అలంకరణగా జండాను ఉపయోగిస్తారు. జండా గురించిన అధ్యయనాన్ని వెక్సిల్లోలజీ (Vexillology) అంటారు.
- ప్రతి దేశ జాతీయ పతాకం ఆ దేశ గౌరవ ప్రతిష్ఠలకు ప్రతీక.
- యుద్ధాల్లో గెలిచిన, ఒలింపిక్ ఆటల్లో విజయం సాధించిన, అతి ఎత్తైన పర్వత శిఖరం అధిరోహించిన, చంద్రమండలంలో అడుగు పెట్టినా అచ్చట ఆ దేశ పతాకం రెపరెపలాడుతుంది.

ఇప్పుడు భారతజాతీయ పతాకం యొక్క గొప్పదనాన్ని శ్రీ సుంకర సత్యనారాయణ గారు ఏమని వర్ణించారో చదువుదామా!

ఎగురవే వినువీధి ఎగురవే జండా
శాంతిదూతగ నేడు – జాతీయ జండా
యుగయుగంబుల జగతి నెగురవే జండా
సౌఖ్యప్రదాతగా స్వాతంత్ర జండా ||ఎగు||

భారతీయుల మహాపోరాట ఫలితమా
వీరయోధుల రక్తధారలకు చిహ్నమా
శాంతిదూత అశోకధర్మ చక్రము దాల్చి
శాంతినిల స్థాపించ నరుదెంచితివి నీవు ||ఎగు||



పెను తుఫానులనెన్ని పెనవేసుకున్న
కడ భారతీయుండు పడిపోవు దనుక
గగనాన ధృవతార కరణి నిల్చెదవు ||ఎగు||

## I. వినండి-సంభాషించండి.

1. ఒక్కొక్క దేశానికి ఒక్కొక్క పతాకం ఎందుకు? 2. మన జాతీయ పతాక నిర్మాత ఎవరు?

## II. చదవండి-ఆలోచించండి-రాయండి.

### అ. పదజాలం పెంపొందించుకుందాం.

యుగయుగాలు = అనేక యుగముల వరకు; జగతి = ప్రపంచం; పెను తుఫాను = పెద్ద తుఫాను; అరుదెంచితివి = వచ్చితివి; పెనవేసుకున్న = చుట్టు ముట్టిన, అల్లుకున్న; పడిపోవు దనుక = మరణించు వరకు; గగనాన = ఆకాశమున; ధృవతార = ధృవ నక్షత్రము; కరణి = విధముగా; నిల్చెదవు = ప్రకాశించెదవు.

### ఆ. భావాలు నేర్చుకుందాం.

ఓ జాతీయ పతాకమా! నేడు శాంతిదూతవలె ఆకాశమనెడు వీధి యందు ఎగురుము. ఈ ప్రపంచమున సుఖముల నిచ్చుదానిగా యుగయుగముల వరకు ఎగురవలసినది. నీవు భారతీయుల స్వాతంత్ర్య పోరాటమునకు ఫలితము. వీర యోధుల త్యాగమునకు చిహ్నము. అశోక ధర్మచక్రమును ధరించి శాంతిని స్థాపించుటకు ఇచ్చటికి శాంతిదూతగా వచ్చితివి. ఎన్ని పెద్ద పెద్ద తుఫానులు వచ్చినను అనగా ఎన్ని యుద్ధములు వచ్చినను, చివరి భారతీయుడు పడిపోవు వరకు ఆకాశమున ధృవతార వలె చిరస్థాయిగా నిలిచి పోయెదవు.

## III. కృత్యము: కింది గేయఖండికలను చదివి సూచనానుసారం కృత్యాలు చేయండి.



అ. (i) కింద ఇచ్చిన పాదాలలో తప్పొప్పులు గుర్తించండి.

1. భారతీయుల స్వల్ప పోరాట ఫలితము ( ) 2. అశాంతి నిలస్థాపించ నరుదెంచితివి నీవు ( )
3. వీర యోధుల శ్రమధారలకు చిహ్నమా ( ) 4. గగనాన ధృవతార కరణి నిల్చెదవు ( )

(ii) ఏ వాచకమో రాయండి.

1. మాత 2. యోధుడు

భారతీయుల... నుండి గేయం చివరి వరకు (2, 3 గేయ ఖండికలు)

ఆ. స్వీయ స్పందన:-

గేయ ఖండికల్లోని సందేశాన్ని నీ సొంతమాటల్లో రాయి.

## IV. వినండి-చర్చించండి-రాయండి.

### అ. జవాబులు రాయండి.

1. యుగాలెన్ని? అవి ఏవి?
2. శాంతిదూత అని పేరు పొందినదెవరు?
3. జాతీయ పతాకంలోని అశోక ధర్మచక్రం విశిష్టత రాయండి.
4. 'ధృవ తార' - అని కవి ప్రయోగించడంలోని అంతరార్థం.

### ఆ. గేయపాదాలు జతపరచండి.

| 'క' వర్గము | 'చ' వర్గము |
|---|---|
| 1. యుగయుగంబుల | అ. రక్తధారలకు చిహ్నమా |
| 2. సౌఖ్య ప్రదాతగా | ఆ. జగతినెగురవె జండా |
| 3. భారతీయుల | ఇ. స్వాతంత్ర్య జండా |
| 4. వీర యోధుల | ఈ. మహా పోరాట ఫలితమా |

## V. స్వీయవ్యక్తీకరణ

1. స్వాతంత్ర్య పతాకమును ఏయే సందర్భాలలో ఎగురవేస్తారో మీ సొంత వాక్యాల్లో రాయండి.
2. నీవు నీ దేశభక్తిని ఎట్లు నిరూపించుకొనెదవో రాయుము.

**VI. భాషావగాహన.**

**అ. కింది పదాలను సొంత వాక్యాల్లో ప్రయోగించండి.**

1. శాంతి దూత  2. యుగయుగాలు  3. స్థాపించు  4. అరుదెంచు

**ఆ. గీత గీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.**

1. శాంతినిల స్థాపించ<u>నరుదెంచితివి.</u>  2. <u>వీర</u> యోధుల రక్తధారలకు చిహ్నమా.

**ఇ వ్యతిరేక పదాలు రాయండి.**

1. శాంతి x  2. అస్వతంత్రత x  3. ధర్మము x  4. మనుజులు x

**ఈ. నిఘంటువులో చూచి అర్థాలు రాయండి.**

1. పెనవేసికొను  2. చిహ్నము  3. తార  4. దాత
5. దూత  6. సౌఖ్యము  7. వినువీధి  8. జగతి

**VII. సృజనాత్మకత**

1. వివిధ వార్తాపత్రికలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురించి వచ్చిన వార్తలను చదివి వాటి తారతమ్యతను పరిశీలించండి.
2. స్వాతంత్ర్య దినోత్సవమునాడు ప్రధానమంత్రి ఎఱ్ఱకోట నుండి ఇచ్చే ఉపన్యాసాన్ని దూరదర్శినిలో లేదా ఆకాశవాణిలో విని ముఖ్యాంశాలను నోట్‌బుక్‌లో రాయండి.

**VIII. లేఖన నైపుణ్యాలు: లేఖారచన –**

విషయం : పఠన దినోత్సవ కార్యక్రమం సందర్భంగా పుస్తక ప్రదర్శన

సంచాలకులు, తెలుగు అకాడమీ,
హైదరాబాదు, తెలంగాణ.

**తేది : 15.10 2018**
సమయం : ఉ. 8.00 గం.. – సా. 6.00 గం..
స్థలం : మునిసిపల్ పాఠశాల మైదానం, అంబర్‌నాథ్, థాణే జిల్లా.

ప్రదర్శన కొరకు పుస్తకములు సమకూర్చవలసినదిగా అభ్యర్థిస్తూ లేఖ

కార్యక్రమానికి రావలసినదిగా కోరుతూ అమ్మమ్మ, తాతయ్యలకు ఆహ్వాన లేఖ



నేనివి నేర్చుకున్నా :
జాతీయ పతాకం విశిష్టత

95D6QZ